01ATP12FF.qxd:01ATP12FF.qxd 13/10/22 11:45 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 13 అక్టోబర్ 2022 పేజీలు : 04

# జలదిగ్బంధంలో అనంత శివారు కాలనీలు

- వర్షాల నేపథ్యంలో తాత్కాలిక పునరావాస కేంద్రాలు
- కాలనీల్లోని ప్రజలందరూ పునరావాస కేంద్రాల్లోకి చేరుకోవాలి
- రానున్న రెండు, మూడు రోజుల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





సహాయక చర్యలు చేపడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే, పోలీసు అధికారులు, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృంద సభ్యులు, అధికారులు

**అనంతపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లా కేంద్రం అయిన అనంతపురం వరద గుప్పిట్లో చిక్కుకుంది. అనంతపురం శివారు కాలనీల ప్రజలు జల దిగ్బంధంలో ఉండిపోయారు. నగరం నడిబొడ్డున ఉన్న మరువ వంక ఉధృతంగా ప్రవహిస్తోంది. మరువ వంక నిలువునా ఆక్రమనణలకి గురవటంతో వంక నీరు సరీగా వెళ్లకకు వంకకు అటు ఇటు ఉన్న రుద్రం పేట, చంద్రబాబు కొట్టాలు, రజకనగర్, 5, 6 వ రోడ్డు, రాజీవ్ కాలనీ తదితర కాలనీలు వరద గుప్పిట్లో చిక్కుకున్నాయి. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సహాయక చర్యలురేఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు శ్రీకారం చుట్టారు. కాగా.. భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో తాత్కాలిక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, కాలనీలోని ప్రజలందరూ పునరావాస కేంద్రాలలోకి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి హెచ్చరిక చేశారు. బుధవారం ఉదయం అనంతపురం రూరల్ మండలం, కక్కలపల్లి కాలనీ గ్రామ పంచాయితీలోని ఆదర్శనగర్, అనంతపురం పట్టణం, 47వ డివిజన్, రంగస్వామినగర్‌లో జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగిన ప్రాంతాలను, చేపడుతున్న సహాయక చర్యలను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, స్థానిక ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో ఇటీవల వర్షాలు భాగా కురిసిన నేపథ్యంలో ప్రత్యేకించి వంక ఆనుకుని ఉన్న కాలనీకి వర్షపు నీరు చేరి ఇళ్లల్లో ఐదు అడుగులపైకి నీరు చేరడం జరిగిందన్నారు. నిన్నటి అర్థరాత్రి ఒంటిగంట నుంచి పోలీసు, అగ్నిమాపక సిబ్బంది సహాయక బృందాలు, స్థానిక పంచాయితీ, రెవెన్యూ బృందాలు అందరూ కలిసి ముందుగా కాలనీలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడం జరిగిందన్నారు. జాకీర్ కొట్టాల, ఆదర్శ కాలనీ రూరల్, పట్టణ ప్రాంతాల్లో కాలువ నీరు ఇళ్లల్లోకి రావడం జరిగిందన్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి సంబంధిత అధికారుల ద్వారా పాఠశాలల్లో, ఉన్నత పాఠశాలల్లో, ఫంక్షన్ హాళ్లలో తాత్కాలిక పురావాస కేంద్రాలలోకి చేరుకోవాలన్నారు. అక్కడ వారికి భోజన వసతి, బస చేసేందుకు వసతి ఏర్పాట్లు అన్నింటినీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ మండల జడ్పిటిసి చంద్రకుమార్; ఎంపిపి వరలక్ష్మి, స్థానిక సర్పంచు తేజస్విని, ఆర్డిఓ మధుసూధన్, మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, తహాశీల్దారు శ్రీధర్‌మూర్తి, ఫైర్, పోలీస్, రెవెన్యూ అధికారులు, ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### అనంతలో కురిసిన భారీ వర్షాలకు

# జల దిగ్బంధంలో రూరల్ గ్రామాలు

**ఓ వైపు జలకళ సంతరించుకున్న వాగులు,వంకలు,, మరో వైపు అస్తవ్యస్తమైన జన జీవనం...**



జలదిగ్బందంలో ఆదర్శనగర్.



జలదిగ్బందంలో రుద్రంపేట

**అనంతపురం రూరల్,అక్టోబర్12ప్రభాతవార్త:**

అనంతలో గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఓ వైపు అనంత నగరంతో పాటు,రూరల్ మండలంలోని గ్రామాలల్లో జలకళ సంతరించుకుని వాగులు,వంకలు,చెరువులు నిండి పోంగి పోర్లడంతో మరో వైపు నగరంలోని లోతట్టు ప్రాంతాలు పోమనాథ్‌నగర్, రజక్‌నగర్, విశ్వశాంతినగర్, అనేక డివిజన్‌లు, రూరల్‌మండలంలోనికాటీగానికాల్వ, కక్కలపల్లి,ఆలమూరు, కట్టకిందపల్లి,కక్కలపల్లికాలనీ, రుద్రంపేట, కురుకుంట, వైఎస్‌ఆర్‌కాలనీ,కామారుపల్లి,చిన్నంపల్లి, అక్కంపల్లి,కొడిమి, రాచానపల్లి,సదాశివనగర్ గ్రామాలు జలదిగ్బందం కావడంతో అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత,రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి,ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప,మేయర్ వశీం,డిప్యూటీ మేయర్లు,ఎంపిలు తలారి రంగయ్య,గోరంట్ల మాధవ్,జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, డిఎస్పీ శ్రీనివాసులు,సిఐలు,అగ్నిమాపక సిబ్బంది,మండల అధికారులు వర్ష ప్రభావిత ప్రాంతాల్లోపర్యటించిస్థానిక సర్పంచులు, ఎంపిపిలు,డ్పటిసిలు,ఎంపిటీసిలు,నాయకులు,సచివాలయా ఉద్యోగులు,వలంర్లీ,కార్మికులను సమన్యాం చేసుకుని జలదిగ్బందంలో ఉన్న ప్రజలను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి కావాలసిన సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది.అదే విధంగా జలదిగ్బందంలో చిక్కుకున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఎటువంటీ ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## ఇష్టానుసారంగా వంకలు ఆక్రమించడం వల్లనే

# వరద నీటి ప్రవాహానికి అడ్డంకి

- ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల వైఫల్యమే ప్రధాన కారణం
- వర్షంలోనే కొనసాగిన పరిటాల సునీత, శ్రీరామ్‌ల పరామర్శ



ముంపు ప్రాంతాల ప్రజలను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పరిటాలసునీత, శ్రీరామ్‌లు

**అనంతపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త బ్యూరో**

ఇష్టానుసారంగా వంకలు ఆక్రమించడం..వాటిపై ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడం వల్లనే అనంతపుంర రూరల్ పరిధిలోని పలు కాలనీలు నీట మునిగాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రుద్రంపేట వంక పొంగి పొర్లడంతో రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని సుందరయ్య కాలనీ, జాకీర్ కొట్టాలు, దండోరా కాలనీ, ఆదర్శనగర్, బిఎన్‌ఆర్ కాలనీ, గొడుగు ముత్యాలప్ప కాలనీ తదితర ప్రాంతాల్లోని నివాస గృహాలు నీట మునిగాయి. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత హైదరాబాద్ నుంచి హుటాహుటిన అనంతపురం వచ్చారు. పరిటాల శ్రీరామ్‌తోపాటు పలువురు స్థానిక నాయకులతో కలిసి కాలనీల్లో పర్యటించి బాధితుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి ఒంటి గంట నుంచి నీరు ఇళ్లల్లోకి వచ్చి ప్రాణాలు అరచచేతిలో పెట్టుకుని కాలం గడిపామని బాధతులు వాపోయారు. విద్యుత్ సరఫరా లేక ఇళ్లలోని వస్తువులన్నీ తడిచిపోయాయని, ఆకలితో ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఉదయం నుంచి తేదేపా శ్రేణులు పై కాలనీలో ఆహారాన్ని సరఫరా చేశారని సునీత, శ్రీరామ్‌లకు బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులను పరామర్శిస్తుండగానే భారీ వర్షం కురిసింది. తడుస్తూనే తమ పర్యటన కొనసాగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇక్కడ బాధితుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ పరిస్థితిపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు సాయం అందించాలన్నారు. తక్షణమే కాలువకు అడ్డంకిగా ఉన్న పొదలని తొలగించి నీరు కిందికి సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# వరద బాధితులకు అండగా అనంత

- వదర ప్రాంతాలలో విస్తృత పర్యటన
- బాధితులకు అండగా ఉంటామని భరోసా
- సురక్షిత ప్రాంతాలకు తరలింపుపై ఆరా

**అనంతపురం సిటీ, అక్టోబర్ 12 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో నడిమి వంక ఉప్పొంగి నగరంలోని పలు కాలనీలు నీటి ముంపునకు గురి కాగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెల్లవారు జాము నుంచే ఆయా ప్రాంతాల్లో పర్యటించి బాధితుల తరలింపు సౌకర్యాల కల్పన, నీటి మళ్లింపు పనులను పర్యవేక్షించారు. నగరంలోని రజక నగర్, రంగస్వామి నగర్, రుద్రంపేట, రాజీవ్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పర్యటించారు. భారీ వర్షాల కారణంగా జలమయమైన కాలనీల్లో పర్యటించి ప్రజలను తరలించే ప్రక్రియను పోలీసు యంత్రంగంతో అడిగి తెలుసుకున్నారు. నడుములోతు నీళ్లలోనే రంగస్వామి నగర్, రజక్‌నగర్ ప్రాంతాల్లో స్వయంగా అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పర్యటించి వరద బాధితులను తరలించేందుకై ప్రత్యేకంగా ట్రాక్టర్లను ఏర్పాటు చేయించి పునరావాస కేంద్రాలకు తరలించారు. వారికి అవసరమైన భోజన ఏర్పాట్లను చేయించారు. అదేవిధంగా రజక నగర్‌లో వరద ప్రభావం ఎక్కువగా ఉండటంతో కాలనీలోకి ట్రాక్టర్‌లో వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. అదే విధంగా రుద్రం పేట పంచాయితీలో సైతం వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి తరలింపు ప్రక్రియపై పోలీసు పంచాయితీ శాఖ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. రుద్రం పేట బ్రిడ్జి వద్ద వరద పరిస్థితిని అధికారులతో ఆరాతీసి లోతట్టుప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అదే విధంగా నడిమి వంక నీటి ఉధృతిని పరిశీలంచిన ఎమ్మెల్యే అధికారులు అప్రమత్తంగా ఉండాలని, బ్రిడ్జి వద్ద ప్రజలు ఉండకుండా చూడాలని ఆదేశించారు. రాజీవ్ కాలనీలో సైతం ఆయన పర్యటించి బాధితుల్లో భరోసా నింపి అప్రమత్తంగా ఉండాలని సూచించి పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రంగస్వామి నగర్‌లో ప్రత్యేకంగా బోట్లు ఏర్పాటు చేయించి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అదే విధంగా రంగస్వామి నగర్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితో కలిసి బాధితుల తరలింపు సహాయ పునరావాస కేంద్రాల ఏర్పాటు, భోజన సదుపాయాల కల్పనపై చర్చించారు. అన్ని వరద ప్రభావిత ప్రాంతాల్లోని నీటిలోనే ఎమ్మెల్యే అనంత పర్యటించి బాధితులకు భరోసా నింపారు. ఎమ్మెల్యే వెంట నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ భాగ్య లక్ష్మితోపాటు పలువురు కార్పొరేటర్లు, వైసీపీ నేతలు, సర్పంచులు, ఆయా ప్రాతాలల్లో పాల్గొన్నారు.



బాధితులకు భోజన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

# భారత్ జోడో యాత్రకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు



భద్రతా ఏర్పాట్ల సమావేశంలో ఎస్పీ కాగినెల్లి పక్కీరప్ప

**డి.హిరేహాళ్ అక్టోబరు 12 ప్రభాతవార్త**

జాతీయ రైతు సేవా విభాగం అధ్యక్షులు, పార్ల మెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జాతీయనేత రాహుల్ గాంధీ చేపట్టిన కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర ఈ నెల 14న ఆంధ్రప్రదేశ్ అనంత పురం జిల్లాలో కర్నాటక సరిహద్దున నున్న డి.హిరేహాళ్ మండలంకు చేరుకో నుంది. ఈ నేపథ్యంలో బుధ వార ం జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి కర్నాటక బళ్ళారి జిల్లా సిఆర్‌పీఎఫ్ ఎస్పీ అరవింద్‌ఆనంద్, అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. విశ్వనాథయ్య, అడిషినల్ ఎస్పీ ఇ.నాంగేంద్రుడు, కల్యణదుర్గం ఇన్‌ఛార్జ్ డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి, కల్యాణదుర్గం రెవెన్యూ డివిజినల్ అధికారి నిశాంత్‌రెడ్డిలతో కలిసి డ్రి.హిరేహాళ్ పోలీస్‌స్టేషన్లో భద్రతా ఏర్పాట్లుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం పోలీస్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ ఆయన భద్రతకు ఎలాంటి డోకాలేకుండా జెడ్‌ప్లస్, సిఆర్‌పీఎఫ్, ఆలిండియా ఈఎస్‌ఎల్ పరిధిలోనున్న విఐపీలకు సరిపడే విదంగా బందోబస్తు ఏర్పాటు చేయువిషయమై ఇరు రాష్ట్రాల అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లా పోలీసులే కాకుండా శ్రీ సత్యసాయి జిల్లా ప్రత్యేక పోలీసులు బలగాలు, ఆర్మీరిజర్వడ్ పోలీసులతో ఈ విఐపీలకు పటిష్టమైన బందోబస్తు కోసం ఒక ఎస్పీ, నలుగురు డీఎస్పీలు, సిఐలు, ఎస్.ఐ.లతో కలిపి దాదాపు 600ల మందిని నియమించడమైనదని ఎస్పీ తెలిపారు. చిత్రదుర్గం జిల్లా రాంపుర నుండి అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మీదుగా 12 కిలోమీటర్ల పాదయాత్ర అనంతరం తిరిగి సరహద్దున ఉన్న బళ్ళారి జిల్లాలోకి ఈ జోడో పాదయాత్ర చేరుకుంటుందని అక్కడిదాకా ఈ పాదయాత్రకు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లులో బాగంగా ఈ చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్పీ చెప్పారు. పబ్లిక్‌కు ఇబ్బంది కలుగకుండ ప్రత్యేక ఏర్పాట్లు, వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని, ఎమర్జెన్సీకి తీసుకోవాల్సిన జాగ్రత్తులు, అత్యవసర వాహనాలు 108 లాంటివి కూడా ఏర్పాటుచేహామని, అక్కడక్క అత్యవసర డైవర్షన్ రహదారుల సౌకర్యం కల్పించడం జరిగిందని ఎస్పీ చెప్పారు. విలేకరుల సమావేశం అనంతరం కర్నాటక చిత్రదుర్గం జిల్లా సరిహద్దు నుండి బళ్ళారి జిల్లా సరిహద్దు వరకు ఆంధ్రప్రదేశ్‌లోని 12 కిలోమీటర్ల రహదారిని ఆయా శాఖల అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఫైర్ సి.ఐ. జిల్లా ఎపిడమిక్ సెల్ అధికారి వేణుగోపాల్, డి.హిరేహాళ్ ఎస్.ఐ.రామకృష్ణారెడ్డి, వైద్యాధకారి శ్రవణ్‌కుమార్, ఏపీఎస్‌పీడీసీఎల్ ఏఈ హానుమంతరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు దాదాగాంధీ, నంతపురం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాఫ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సరిహద్దున రహదారులను పరిశీలిస్తున్న ఇరు రాష్ట్రాల అధికారులు

# వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

- ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాయకులను, అధికారులను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్,ఎంపి,జెడ్పి చైర్మన్,
- మూడు చోట్ల బాధితులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు కలెక్టర్.



వర్షం నీరు చేరిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, జెడ్పి చైర్మన్.

**అనంతపురం రూరల్,అక్టోబర్12ప్రభాతవార్త:**

వర్షపు నీరు చేరిన కాలనీ ప్రజలకు ఎటువంటీ ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు నిర్వహించమని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి,కలెక్టర్ నాగలక్ష్మి,ఎంపి గోరంట్ల మాధవ్,జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ,సీనియర్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ గ్రామ పంచాయితీలోని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక సర్పంచ్, ఆర్‌డిఓ మధుసూధన్,తహశీల్దార్ శ్రీధరమూర్తి, డీఎస్పీ శ్రీనివాసులు, సిఐ విజయ్ భాస్కర్‌గౌడ్, ఎంపిడిఓ బాబా ఫకృద్దీన్, పంచాయితీ కార్యదర్శులు,ఎంపిటిసిలు, నాయకులు, మండల అధికారులతో కలసి ఎమ్మెల్యే,కలెక్టర్,ఎంపి,జెడ్పి చైర్మన్ పర్యటించారు. మంగళవారం రాత్రి నుంచి పైతట్టు ప్రాంతాల్లో వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో నీటి ప్రవాహం అధికమై పై ప్రాంతాల్లోని చెరువులు నిండి మరువ పారుతుండంతో కక్కలపల్లి కాలనీ పంచాయితీలో గల లోతట్టు ప్రాంతాలల్లోని ఇండ్లలోకి వర్షం నీరు చేరిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి,కలెక్టర్ నాగలక్ష్మి,ఎంపి గోరంట్ల మాధవ్,జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ వెంటనే ఆర్‌డిఓ మధుసూధన్,డీఎస్పీ శ్రీనివాసులు,సిఐ విజయ్ భాస్కర్‌గౌడ్,తహశీల్దార్ శ్రీధరమూర్తి, ఎంపిడిఓ బాబా ఫకృద్దీన్‌లతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించి సర్పంచ్‌తేజశ్వణీ, అధికారులను,ఎంపిటిసిలను,నాయకులను అప్రమత్తం చేసి సర్వర్తమే సహయ చర్యలు చేపట్టాలని ఆదేశించించడంతో ఇండ్లలోకి నీరు చేరి ఇబ్బందులు పడుతున్న ప్రజలందరిని క్షేమంగా ఇండ్లలో నుంచి సురక్షిత ప్రాంతాలనికి తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా ఎప్పుడూ ఇంత వర్షాలు రాలేదని కాని నేడు అధిక వర్షాలు కురుస్తుండంతోనే అర్బన్,రూరల్ ప్రాంతాల్లోని వివిధ కాలనీలు జలదిగ్బందం అయ్యాయన్నారు.ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అగ్నిమాపకశాఖ,పోలీసులుశాఖ అధికారులను పిలిపించి తాడు సాయంతో ప్రజలు తరలించే చర్యలు చేపట్టారు.కాలనీలో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థిక సాయం కింద రూ.3800 నా పొంత నిధులలో 3వేలు 25 కేజీల బియ్యం ప్యాకెట్ అందిస్తామన్నారు.కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ అర్ధరాత్రి నుంచే సహాయక చర్యలు చేపట్టి అందరిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నారు. అదే విధంగా వచ్చే మూడు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని కావున ప్రజలందరు అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకుడు ధనుంజయ యాదవ్,ఎడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి, జెడ్పిటిసి చంద్రకుమార్,ఎంపిపి వరలక్ష్మి,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,మండల కన్వీనర్లు గొవిందరెడ్డి, పవన్,ఎంపిటిసిలు శ్రీనివాసులు,వడ్డే శ్రీనివాసులు, సందీప్‌యాదవ్, వెంకటేశ్వర్లు, నాయకులు శ్యామ్‌సుందర్‌శాస్త్రీ, మాధన్న యాదవ్, ఈశ్వరయ్య, ఎంఆర్‌పిఎస్ రమణ,ఈఓఆర్‌డి అలివేలమ్మ, పంచాయితీ కార్యదర్శులు అశోక్‌బాబు, లక్ష్మినారాయణ, బాల,మహి, సచివాలయ, వలంటర్లీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.



ప్రజలను తాడు సహాయంతో బయటికి తీసుకువస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

# యువతలో దాగిఉన్న ప్రతిభ ప్రపంచానికి పరిచయం చేసే విధంగా నెహ్రూయూ యువ కేంద్రం

- అనంతపురం జిల్లా యువజన ఉత్సవం
- మంత్రి ఉష శ్రీచరణ్

**అనంతపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త బ్యూరో**

నెహ్రూ యువ కేంద్రం అనంతపురం, జాతీయ యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ, భారత ప్రభుత్వం ఎన్‌ఎస్‌ఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, అనంతపురం వారితో సంయుక్తంగా జిల్లా యువ ఉత్సవం 2022 కళాశాల డ్రామా హాల్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఉషాశ్రీ చరణ్, డిప్యూటీ కలెక్టర్ కేశవనాయుడు, జిల్లా యువజన అధికారి అనంతపుంర సందీప్‌కుమార్, జిల్లా యువజన అధికారి రాయచూర్ బిసాటి భరత్, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి, డిడిఓ శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆదిరెడ్డి పరదేశీనాయుడు, స్వచ్ఛభారత్ అవార్డు గ్రహీత జీవన్‌కుమార్, యస్‌ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఓ.ప్రణతి, మిగతా 4లో..



కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారం భిస్తున్న మంత్రి ఉష శ్రీ చరణ్

02ATP27.qxd:02ATP27.qxd 13/10/22 10:45 PM Page 1



## వైఎస్ఆర్ భీమా అందజేత


వైఎస్ఆర్ భీమాను అందజేస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త : ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్ ఆధ్వర్యంలో రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి సతిమణి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా చైర్ పర్సన్ కాపు భారతి బుధవారం రాయదుర్గం పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన వైఎస్ఆర్ భీమా పథకం సొమ్మును అందజేశారు. పట్టణంలోని 14వ వార్డు నందు కసందుల శివకుమార్‌కు పదివేలు, పింజారి షేక్ కు పదివేల రూపాయాలు వైఎస్ఆర్ భీమా పథకం ద్వారా ప్రభుత్వం అందించిన సొమ్మును ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీనర్ ముస్తాక్, వైసీసీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో ..పాల్గొననున్న మండల కాంగ్రెస్ శ్రేణులు


నాయకులకుపిలుపు నిస్తున్న జిల్లా కాంగ్రెస్ ఎస్‌సి సెల్ కన్వీనర్ వైహెచ్ రామాంజినేయులు

కుందుర్పి, అక్టోబర్, 12, ప్రభాతవార్త: రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర కర్ణాటకలో ముగింపు చేసుకొని ఈనెల 14వతేది అనంత పురం జిల్లా రాయదుర్గం నియోజక వర్గం డి హిరేహాళ్ మండలం చేరుకుంటున్న శుభసందర్భంగా రాహుల్ గాంధీకి స్వాగతం పలుకడానికి మాజీ మంత్రి యన్ రఘువీరారెడ్డి పిలుపు మేరకు కుందుర్పి మండలం నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు నాయకులు అభిమానులు తరలి వెళా ్లలని జిల్లా కాంగ్రెస్ ఎస్‌సి సెల్ కన్వీనర్ వైహెచ్ రామాంజినేయులు సీనియర్ నాయకుడు గౌని తిప్పేస్వామి పిలుపు నిచ్చారు.ప్రభాతవార్తతో మాట్లాడతూ జూడోయాత్రలో భాగంగా ముందుకు కొనసాగుదామని పేర్కొ న్నారు.

## అంతుచిక్కని.. ఉద్యానవన పంటలభీమా


రైతు శారద

కుందుర్పి, అక్టోబర్,12,ప్రభాతవార ్త : కరువు కాటకాలతో అల్లాడుతూ అప్పులుచేసి నగలుసహా తాకట్టు పెట్టి దానిమ్మ పంట పెట్టిన క్రాప్ బుకింగ్‌లో నమోదుఅయిన పక్కా సమాచారం అన్‌లైన్‌లో వున్నా 5లక్షలు తక్కువ వున్నా ఖాతాలో జమకాకపోవడం దారుణంఅని శారద వైప్‌అప్ శేషశయన ప్రభాతవార్తతో అవేదనవ్యక్త పరిచారు మండల పరిదిలో దాదాపు 80 మంది రైతులు వాణ్యి పంటల పరంగా నష్టపోయారని 2వ విడత జాభితాలు ఏటలు పంపిన ఇంతవరకు రైతులుకళ ్ళకాయలు కాచేలా ఎదురు చూసిన డబ్బులు జమ కాకపోవడం విసుగెత్తి పోతూన్నారు అర్‌టిఎస్ అధికారుల నిర్లక్షం పెద్దరైతులకు శాపంగా మారుతుందని శారదవైప్‌అప్‌శేషశయన వాపోతున్నారు మండల ఎట అర్‌బికె ఏటలు రైతులకు అనుగుణంగా మాట్లాడుతారు డబ్బులకు భరోసా లేదుకాని మాటాలభరోసా మిగులుతుంది అంటున్నారు.రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి ఉషాశ్రీచరణ్ 2వవిడుత పంటనష్ట పరిహారంపై దృషి ్టసారించి రైతులను అదుకో వాలని కోరుచున్నారు.

## రెగ్యులర్ పశువైద్యాధికారిని నియమించండి సర్పంచ్ పూజ


విచారిస్తున్న సర్పంచ్ పూజ

బ్రహ్మసముద్రం అక్టోబర్ 12 ప్రభాతవార్త, : మండలకేంద్రం లోవున్న పశు వైద్యశాలను సర్పంచ్ పూజ తనికీ చేశారు. పశువైద్యాదికారిగా సూర్యనారా యణరెడ్డి విధులు నిర్వహిస్తున్న పశువైద్యాదికారి రాయదుర్గంలో రెండు సెంటర్‌లో విధులు నిర్వ హిస్తున్నారు బ్రహ్మసముద్రం మండలంకు అదనపుభాద్యతలు అప్పగిం చడంతో ఇక్కడికి రెండు,మూడురోజులకొకసారి వచ్చివెళ్తున్నారు.దీనికి తోడు వర్షాలు అధికంగా కురుస్తుండటంతో గొర్రెలకు,మేకలకు పశువులకు అత్యవసర చికిత్స అందించాలంటే డాక్టర్ అందుబాటులో లేనిపరిస్థితులు తలెత్తుతున్నాయని మండల పశువైద్యాదికారి అదనపుభాధ్యతలు తప్పించి రెగ్యులర్ డాక్టర్‌ను నియమించేలా అన్నతాదికారులు చర్యలు తీసుకోవాలని పత్రికాముకంగా విన్నవించుకొన్నారు.సర్పంచ్‌తో పాటు ఎంపిటీసి నాగలక్ష్మి,రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై సమీక్ష


సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 12 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్‌హరిచందన్ లేపాక్షి పర్యటన ఏర్పాట్ల పై బుధవారం స్థానిక సచివాలయంలో సర్పంచు ఆదినారాయణ అధ్యక్షతన సచివాలయం సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచు ఆదినారాయణ, ఇఒఆర్‌డి శివన ్న మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ లేపాక్షి రాక మనకెంతో గర్వకారణమన్నారు. గవర్నర్ పర్యటనలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సచివాలయం సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సచివాలయం సిబ్బంది నడుచుకోవాల్సి వుంటుందన్నారు. ఈ నెల 16న గవర్నర్ లేపాక్షి పర్యటన ఖరారైందన్నారు. రాష్ట్ర ప్రథమ పౌరుడైన గవర్నర్ పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. గవర్నర్ లేపాక్షి పర్యటన ముగిసేవరకు సచివాలయం సిబ్బంది ప్రతి ఒక్కరు అందుబాటులో వుండాలన్నారు. ప్రధానంగా గవర్నర్ లేపాక్షి పర్యటన సందర్భంగా మొక్కలు నాటే కార ్యక్రమం, రక్తదాన కార్యక్రమం వుంటుందన్నారు. ఈ రెండు కార్యక్రమాల్లో సచివాలయం సిబ్బంది విధిగా పాల్గొనాలని వారు సూచించారు. ఈ కార ్యక్రమంలో లేపాక్షి పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ర్యాలీని విజయవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న జగ్గలి రమేష్

గుంతకల్లు టౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : ఈ నెల 14న ఎస్‌సి, ఎస్‌టి, ప్రజాసంఘాలు అనంతపురంలో తలపెట్టిన ర్యాలీని విజయవంతం చేయాలని కెవిపిఎస్ డివిజన్ అధ్యక్షులు జగ్గలి రమేష్ పిలుపునిచ్చారు. ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని రాపాడుకునేందుకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా పరిషత్ ఎదురుగా వున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ర్యాలీ ప్రారంభమై కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ర్యాలీకి కెవిపిఎస్ సంపూర్ణమద్దతు వుంటుందని ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో నాయకులు అరుణ్, గోవిందు, మస్తాన్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## మూడు ముఖాలమ్మ దేవాలయానికి రూ.50వేలు విరాళం


విరాళం అందజేస్తున్న మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు వన్నప్ప

బొమ్మనహాళ్, అక్టోబర్ 12 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని దళిత వాడలో నిర్మిస్తున్న మూడు ముఖాలమ్మ దేవాలయానికి బొమ్మన హాళ్ వాల్మీకి సంఘం అధ్యక్షులు వన్నప్ప, వారి కుటుంబ సభ్యుల సహకారంతో రూ.50 వేల వితరన అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ దళిత వాడలో సుమారు 200 కుటుంబాల దాకా ఉన్నాయని దళిత వాడలో అమ్మవారి ఆలయం నిర్మించడం శుభ సూచకం, మా వంతు సహకారం అందించామన్నారు. దళిత సోదరులు హమాలీరాజు, తలారి వన్నూరుస్వామి, కెంచప్ప హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత సోదరులు మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని, వారి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం దాతలు మ ఉందుకు వచ్చి విరాళాలు అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, వన్నూరుస్వామి, నీలకంఠి గణేష్, భారతి వారి బృందం పాల్గొన్నారు.

## 14వ తేది రాహుల్ గాంధీ పాదయాత్రకు తరలి రండి

బొమ్మనహాళ్, అక్టోబర్ 12 ప్రభాతవార్త : బుధవారం పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ చరవాణి ద్వారా మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ భారత్‌జోడో కార్యక్రమానికి 14వ తేది హీరేహాళ్ మండాలనికి వస్తున్నారని వారికి మద్దతుగా బొమ్మనహాళ్, కణేకల్లు, రాయదుర్గం, గుమ్మఘట్ట, హీరేహాళ్, కాంగ్రెస్ అభిమానులు భారీగా తరలి వచ్చి పాదయాత్రను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. దేశంలో అరాచక శక్తులను పెంచి పోషిస్తున్న బిజెపిని ఢిల్లీలో గద్దె దింపాలంటే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లౌకిక వాదులు, కమ్యునిస్టు పార్టీలు సైతం కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. భారత దేశంలో పెరిగిపోతున్న మతతత్వాల పార్టీలను అణచివేసి లౌకిక వాదానికి జీవం పోయాలంటే మేధావులు, ఉద్యోగులు, విద్యావంతులు కలిసి వస్తే తప్పా సమస్యలు పరిష్కారం కావని అందుకు విభజించు పాలించు అనే బిజెపి నినాదాన్ని తిప్పికొట్టాలంటే ప్రజలందరూ ఏకమై లౌకిక వాదానికి మద్దతు ఇవ్వాలని వారు కోరారు.

## ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం వైద్యశిబిరానికి విశేషస్పందన


వైద్యశిబిరంలో పాల్గొన్న ప్రజలు

లేపాక్షి, అక్టోబర్ 12 ప్రభాతవార్త : మండలంలోని కోడిపల్లి పంచాయతీ లోని విభూతిపల్లి గ్రామంలో బుధవారం ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం గ్రామానికి విచ్చేసిన విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామస్తులు వైద్యశిబిరంలో వైద్యచికిత్సలు పొందారు. డాక్టర్ ఆదేశ్‌బాబు మహిళా ఆరోగ్య సిబ్బందిచే జ్వరాలు, తలనొప్పి, దగ్గు, జలుబు, తదితర సాధారణ జబ్బులకు గురైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగపడేవిధంగా స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి వారి ఆరోగ్యానికి అండగా నిలవడం హర్షించతగ్గ విషయమని లేపాక్షి మండల టిడిపి కన్వీనర్ జయప్ప పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచు జయకృష్ణారెడ్డి, ఎంపిటిసి గంగాధర్, కోడిపల్లి నాగరాజు, మురళి, శంకర్, హరి, పెద్దన్న, అశ్వత్థప్ప, వేణు, ఆదినారాయణ, రామాంజి, వేణు, తిమ్మప్ప, శివ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే సంక్షేమఫలాలు అందిస్తున్న ఘనత వైసీపికే దక్కుతుంది విశ్వ

బెలుగుప్ప అక్టోబర్ 12 ప్రభాతవార్త, : ప్రజల చెంతకే సంక్షేమఫలాలు అందిస్తున్న ఘనత వైసీపి ప్రభుత్వంకే దక్కుతుందని మాజి ఎంయల్ఎ విశ్వేశ్వరరెడ్డి అన్నారు.మండలంలోని హనిమిరెడ్డిపల్లి గ్రామంలో భుధవారం గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న విశ్వేశ్వరరెడ్డికి ఘనస్వాగతంపలికారు సర్పంచ్ మారుతమ్మతో కలిసి గ్రామదేవత నల్లమ్మదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రతిగడపకు తిరిగి సంక్షేమఫలాలు అందుతున్న తీరును అడిగితెలుసుకొన్నారు.అర్హులైన ప్రతిఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమఫలాలు అందేలా చూడాలని అధికారులకు చెప్పారు.గ్రామంలోవున్న సమస్యలను ప్రజలనుండి అడిగి తెలుసుకొన్నారు,ఈకార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న,త్రిలోకనాథరెడ్డి,శివలింగప్ప,శ్రీనివాసులు,గోపాల,ఎర్రిస్వామి, ఆనంద్, భోజ్జన్న.సురేష్,హనుమంతప్ప,అధికారులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## స్వచ్ఛ భారత్ కార్మికుల సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న జెవి రమణ

రామగిరి, అక్టోబర్ 12 ప్రభాతవార్త : మండలం లో స్వచ్ఛ భారత్ కార్మికుల సమావేశం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్మికుల మండల కన్వీనర్ పేరూరు నాగరాజును, కో కన్వీనర్ గా రామగిరి ముత్యాలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జెవి రమణ మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ కార్మికులకు ఎనిమిది నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని, ప్రభుత్వ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించుకోవడానికి కార్మికులందరూ ఏకం కావాలని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళావతి, నరసమ్మ, ముత్యాలమ్మ, కదిరప్పలతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## డిడిలు చెల్లించి టిసి బుక్‌లు, రికార్డ్ షీట్‌లు తీసుకెళ్ళండి

కొత్తచెరువు, అక్టోబర్ 12, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలోని ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు మరియు అన్ని యాజమాన్య ఉపాధ్యాయులు టి.సి. బుక్కుల కొరకు రూ.300/-, రికార్డు షీట్‌ల కొరకు రూ.150/-లను డిడిల రూపంలో చెల్లించి తీసుకెళ్ళాలని జిల్లా విద్యాధికారిణి మీనాక్షమ్మ గురువారం ఒక ప్రకటనలో కోరారు. డిడిలను కేర్‌ఆఫ్ ద సెక్రెటరీ, డిసిఇబి, అనంతపురం, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, సాయినగర్, అనంతపురం. ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐఎన్00806 పేరిట చెల్లించి, సంబంధిత తనిఖీ అధికారి ద్వారా డిఇఒ కార్యాలయంలో అందజేసి టిసి బుక్‌లు మరియు రికార్డ్ షీట్‌లను తీసుకువెళ్ళవచ్చున్నారు.

## పార్థసారధిని సన్మానించిన వడ్డెర సంఘం నాయకులు


పార్థసారధిని సన్మానిస్తున్న వడ్డెర సంఘం నాయకులు

పరిగి, అక్టోబర్ 12 ప్రభాతవార్త : మండలానికి చెందిన వడ్డె హనుమయ్య వడ్డెర సాధికారిక సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా బుధవారం టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారధిని వడ్డెర సంఘం నాయకులు కలిసి గజమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పార్థసారధి అన్నారు. వడ్డె హనుమయ్య మాట్లాడుతూ సాధికారిక కమిటీలో తనకు స్థానం కల్పించినందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, నారా లోకేష్, జిల్లా, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైలుకిందపడి యువకుడు ఆత్మహత్య


గిరీష్ (ఫైల్‌ఫోటో)

హిందూపురం టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త : హిందూపురం రూరల్ అప్పలకుంటకు చెందిన నాగరాజు కుమారుడు గిరీష్ (24) మంగళవారం రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే ఎస్ఐ బాలాజీనాయక్ తెలిపిన వివరాల మేరకు గిరీష్ విజయవాడలో డిగ్రీ చదువుతున్నాడు. వైజాక్‌కు చెందిన ఓ యువతితో సోషియల్ మీడియా ద్వారా గిరీష్ పరిచయం ఏర్పరుచుకున్నాడు. ఈ క్రమంలో యువతి గిరీష్‌తో మాట్లాడడంలేదని మనస్థానానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.

## అనారోగ్యంతో న్యాయవాది మృతి


శ్రీరామిరెడ్డి (ఫైల్‌ఫోటో)

హిందూపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది శ్రీరామిరెడ్డి (70) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంగా బాధపడుతూ బెంగుళూరులో చికిత్స పొందేవారు. ఈ క్రమంలో బుధవారం ఆయన గుండెపోటుకుగురై మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. శ్రీరామిరెడ్డి 9సంవత్సరాలు అడిషనల్‌పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. శ్రీరామిరెడ్డి మృతి పట్ల పలువురు న్యాయవాదులు సంతాప ం వ్యక్తం చేశారు.

## బ్యాంకులను తనిఖీ చేసిన పోలీసులు


బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడుతున్న సిఐ రామసుబ్బయ్య

గుంతకల్లు టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార ్త : పట్టణంలోని పలు బ్యాంకులను ఒన్‌టౌన్ సిఐ రామ సుబ్బయ్య తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయా బ్యాంకు మేనేజర్లతో సమావేశమై బ్యాంకులు తీసుకుంటున్న సెక్యూరిటీ విషయాలను అడిగి తెలుసుకున్నారు. పకడ్బంధీగా సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలని సిఐ సూచించారు.

## తేదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయండి

### - తేదేప రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి


సమావేశంలో మాట్లాడుతున్న తేదేపా నేతలు

గుడిబండ, అక్టోబర్ 12 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృసి చేయాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్దయర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి కోరారు. ఈస ందర్భంగా ఆయన పట్టభద్రుల ఓటు నమోదుపై గుడిబండ మండల పరిధిలోని మొరుబాగల్, ముతుకూరు, తాళకెర గ్రామ పంచాయితీ తెలుగు దేశం పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు. అలాగే పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకుని పశ్చిమ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సన్నీరప్ప, మాజీ ఎంపిటిసిలు పురుషోత్తం, రాజేంద్ర, కాంతరాజ్, తెలుగు యువత కార్దయర్శి శ్రీకాంత్, మండల కోఆర్డినేటర్ భీమరాజు, తేదేపా నాయకులు నాచేపల్లి గంగాధర్, ఈరన్న, హనుమంతరాయప్ప, సన్నిరప్ప, హనుమంతప్ప, డిసి రమేష్, కమ్మరి తిప్పేస్వామి తదితర తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగపూజలో పాల్గొన్న తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి


గంగపూజ నిర్వహిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, టీడీపీ నేతలు

గుడిబండ, అక్టోబర్ 12 ప్రభాతవార్త

గంగపూజలో తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, గుడిబండ మండల పరిధిలోని మోరుబాగిల్ గ్రామంలోగల చెరువు దాదాపు 40 సంవత్సరాల తర్వాత నిండటంతో గుణేమోరుబాగల్ సర్పంచు నారాయణప్ప ఆహ్వానం మేరకు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ క్షుడు, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి గంగపూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. దాదాపు 40 సంవత్సరాల తర్వాత మోరుబాగిల్ చెరువు నిండడంతో చుట్టుపక్కల గ్రామాల రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారిందని భూ గర్భజలాలు పైకి వచ్చి బోరు బావుల రైతులకు సమృద్ధిగా నీళ్ల వస్తాయని అలాగే వ్యవసాయానికి ఎంతో లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, మాజీ ఎంపిపి సన్నీరప్ప, వీరశైవ జిల్లా అధ్యక్షులు దుర్గేష్, గుణే మోరుబాగల్ సర్పంచు నారాయణప్ప, శివకుమార్, పురుషోత్తం, మాజీ ఎంపిటిసిలు భోజరాజు, రాజేంద్ర, ఎంపిటిసి కృష్ణప్ప, నాచేపల్లి గంగాధర్, మాజీ స్పంచు మంతేష్, ఫక్రుద్దీన్, జగదీష్, నాగప్ప, నాగభూషణ్, బిటి పల్లి ఈరన్న, జయన్న, రమేష్, బాలేపల్లి మంజునాథ్, తెలుగు యువత కార్యదర్శి శ్రీకాంత్, హనుమంతరాయప్ప, డాక్టర్ కృష్ణమూర్తి, ఈరన్న తదితర తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుక్కపట్నం ఆర్‌టిసి బస్టాండ్‌ను అభివృద్ధి పరచండి

### - పుట్టపర్తి డిపో మేనేజర్‌ను కొరిన సామకోటి


డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సామకోటి ఆదినారాయణ దృశ్యం

పుట్టపర్తిరూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి ఎంతో ఘనచరిత్ర కలిగి ఉన్న బుక్కపట్నం మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ఆర్‌టిసి బస్టాండ్ రూపురేఖలు మార్చి అభివృద్ధి పరచాలని శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెదేపా నాయకులతో కలసి పుట్టపర్తి ఆర్‌టిసి డిపో మేనేజర్ ఇనాయతుల్లాకు విన్నవించారు. ఈ మేరకు బుధవారం పుట్టపర్తిలోని డిపో మేనేజర్ కార్యాలయంలో ఆయనను కలుసుకొని వినతిపత్రం సమర్పించారు. అనంతరం సామకోటి ఆదినారాయణ పాత్రికేయులతో మాట్లాడుతూ, మండల కేంద్రంగా బుక్కపట్నంకు ఎంతో ప్రాశస్థం ఉందని, భగవాన్ సత్యసాయి బాబా విద్య నభ్యశించేందుకు కాలినడకన పుట్టపర్తి నుండి బుక్కపట్నం పాఠశాలకు వచ్చి వెళ్ళే వారని, ఆ మహనీయుడు నడయాడిన పవిత్రమైన ఈ ప్రాంత అభివృద్ధిని, ప్రాశస్త్యాన్ని దృష్టిలో ఉంచుకొని బుక్కపట్నం బస్ స్టాండ్‌ను అన్ని విధాల అభివృద్ధి పరచాలని ఆయన కోరారు. ముఖ్యంగా బస్టాండ్ నందు వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు, పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండల కేంద్రాల మీదుగా గతంలో నిర్వహిస్తున్న టౌన్ సర్వీసులను పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కాంట్రాక్టర్ ఈశ్వరయ్య, ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ బాషా, సాయి ప్రసాద్, సుధాకర్, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి


తహశీల్దారు ఆనంద్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న వాల్మీకి కులస్తులు

మడకశిర టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో 40 లక్షలకుపైగా ఉన్న వాల్మీకులు గతంలో ఎస్టీ జాబితాలో ఉండేవారని అయితే అన్యాయంగా తొలగించారని వాల్మీకి నేతలు పేర్కొన్నారు. బుధవారం మడకశిరలో వాల్మీకులు అందరూ సమైక్యంగా వారి కుల పెద్దలు అయినా కోనాపురం ఈశ్వరయ్య రిజర్వేషన్ కోసం విజయవాడలో సత్యగ్రహ దీక్ష చేపట్టడం జరిగిందని ఆ దీక్షకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని వాల్మీకి నేతలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మడకశిరలో చింతపడు మోహన్, బోయ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, నాగరాజు, శ్రీనివాసులు పుట్టకామప్ప, కుళ్లాయప్ప రవీంద్రనాథ్, మనోహర్, నాగరాజు,ఓబులేసు తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తమ డిమాండ్లను సైతం తహశీల్దారు వినతి రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా వాల్మీకి సోదరలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీ కొనడంతో విద్యార్థి మృతి


ట్రాక్టర్ ఢీ కొనడంతో మృతి చెందిన బాలుడు

గుడిబండ, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని బాలతిమ్మనపల్లి గ్రామంలో విద్యార్థిని ట్రాక్టర్ ఢీ కొనడంతో బాలుడు అక్కడికక్కడే మరణించాడు. వివరాల్లోకి వెళితే.. బాలతిమ్మనపల్లి గ్రామానికి చెందిన రాజన్న కుమారుడు దిలీప్‌కుమార్(10) అనే విద్యార్థి గుడిబండ మండల కేంద్రంలోని రవీంద్రభారతి పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. తమ గ్రామంలోకి పాఠశాల బస్సు రాకపోవడంతో మోరుబాగల్ గ్రామానికి సైకిల్ మీద వెళ్లి అక్కడ నుంచి పాఠశాల బస్సులో వెళ్లేవాడు. తన గ్రామం నుంచి సైకిళ్లలో మోరుబాగల్ గ్రామానికి వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన రంగస్వామి అనే అతని ట్రాక్టర్ దిలీప్‌కుమార్ సైకిల్‌కు ఢీ కొట్టగా దిలీప్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి రాజన్న ఫిర్యాదు మేరకు పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని డ్రైవర్‌పై కేసు నమోదు చేసి మృతదేహానికి పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## మరింత మెరుగైన వైద్యం అందించండి...డిఎంహెచ్‌ఓ

డి.హిరేహాళ్ అక్టోబరు 12 ప్రభాతవార్త

రోగులకు లేబరేటరీలో అందించే పరీక్షలు మరింత మెరుగ్గా అందించి సీజనల్ వ్యాధులు సోకకుండ వైద్యసేవలు అందించాలని డి.హిరేహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రావణ్‌కుమార్‌ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారు విశ్వనాథయ్య ఆదేశించారు. బుధవారం భారత్ జోడో యాత్ర భద్రతా ఏర్పాట్ల పరిశీలించేందుకు ఆయన జిల్లా ఎపిడమిక్ సెల్ అధకారి వేణుగోపాల్‌తో కలసి డి.హిరేహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఓ ఆసుపత్రిలో నిర్వహించు అన్ని విభాగాల రికార్డులను పరిశీలించి ఓపీ వివరాలు సిబ్బందిని విచారించి తెలుసుకున్నారు. లేబరేటరీ పరిశీలించి ఆసుపత్రిలో ప్రసవించిన మహిళ పలుకురించి ఆమె ఆరోగ్యం, క్షేమసమాచారం లాంటి వివరాలు అడిగి తెలుసుకుని ఆసుపత్రి ప్రసవాలపైన, రికార్డులు తయారీపైన సంతృప్తి వ్యక్తంచేసి ఆసుపత్రి ప్రసవాలు మరింత పెంచాలిని సిబ్బందికి సూచించారు. ప్రతినెల 15కుపైగా ఆటసుపత్రి ప్రసవాలు జరుగాలని ఆవిదంగా జాగ్రత్తలు తీసుకోవాలని, రోగులు, గర్భిణీలను ఆప్యాతగా పలుకరించి వైద్యసేవలు అందించి వారి మన్ననలు పొందాలని వైద్యాధికారి ఇతర సిబ్బందికి తెలిపారు. ఇందులో ఎంపీహెచ్ఈఓ రాజశేఖర్‌రెడ్డి, ఎల్.టి.ప్రతాప్, ఎంపీహెచ్‌ఎస్‌లు శాంతకుమారి, జ్ఞానేశ్వరి, స్టాఫ్‌నర్స్ షమున్నీషా, వైద్య సిబ్బంది శివకుమార్, రమణ పాల్గొన్నారు.


ఆసుపత్రిలో ప్రసవించిన మహిళను పలుకరిస్తున్న డీఎంహెచ్ఓ

